విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : ఆదివారం సా॥ 6-21
సహోరీ : సోమవారం ఉ॥ 04-47

నిరుద్యోగులను నట్టేట ముంచకండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : మేడం తిప్పం, మాటతప్పం అన్న జగన్‌మోహన్‌రెడ్డి నిరుద్యోగులను నట్టేట ముంచాడని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు తీవ్రంగా దుయ్యబట్టారు. స్థానిక తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎటుచూసినా నిరుద్యోగ యువత ఆర్తనాదాలే వినపడుతున్నాయన్నారు. తాను అధికారంలోకి రాగానే రెండు లక్షల 30 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తానని పలికిన జగన్మోహన్‌రెడ్డి నేడు నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అన్నారు. నాటి ప్రభుత్వం స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులను ప్రోత్సహించి తద్వారా విదేశీ విద్య తో వారి భవితకు పూలబాట వేశారు కానీ నేడు జగన్మోహన్ రెడ్డి అటు స్టడీ సర్కిల్ నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థుల భవితకు ఆదిలోనే అడ్డుకట్ట వేశాడు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు కొనకళ్ళ జగన్నాథ రావు,మాజీ మున్సిపల్

చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గోపు సత్యనారాయణ, లంకె నారాయణ, బత్తిన దాసు, పి వి ఫణి కుమార్ ,తదితర ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సభ్యుల సహకారంతోనే అభివృద్ధి

హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ

విశాలాంధ్ర-చల్లపల్లి : సభ్యులందరి సహకారంతోనే వక్కలగడ్డ పిఏసిఎస్‌ను అభివృద్ధి పథంలో నడపగలిగామని సొసైటీ చైర్‌పర్సన్ హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు. మండల పరిధిలోని వక్కలగడ్డ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజనసభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు సురేంద్ర బెనర్జీనాథ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరి సహకారంతోనే సహకార సంఘాన్ని దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచేలా అభివృద్ధి చేయగలిగానని పేర్కొన్నారు. సంఘంలో రుణం పొందిన ప్రతి సభ్యుడు బాధ్యతతో రుణాన్ని తిరిగి చెల్లించడంతో ప్రతీ యేటా నూరు శాతం వసూలు సాధించిన ఘనత దక్కిందన్నారు. జాతీయ బ్యాంకు లకు ధీటుగా డిపాజిట్లు సంఘంలో ఉన్నాయని తెలిపారు. ఖాతాదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సిబ్బంది సైతం ఏ సమయంలోనైనా వారికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తూ ఖాతాదారుల మన్ననను పొందుతున్నారని ప్రశంసించారు. తమ సంఘాన్ని సమాజసేవలోనూ భాగస్వామ్యం చేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సహకార సంఘాన్ని అన్ని హంగులతో కంప్యూటర్లు, ఏసీలు అమర్చి పునరుద్ధరించామని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధి కోసం తమకు సహకరిస్తున్న సభ్యులకు ఖాతాదారులకు సురేంద్రనాథ్ బెనర్జీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వక్కలగడ్డ సహకార సంఘ నిర్మాణానికి, అభివృద్ధికి నిరంతరం పరితపించిన మాజీ సంఘ సభ్యులు, కృష్ణాజిల్లా సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ మల్లు పెద్ది రామసుబ్బయ్య కాంస్య విగ్రహాన్ని సొసైటీ ఆవరణలో నిర్మించడం కోసం వారి కుటుంబ సభ్యుల విన్నపాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పర్సన్లు గోరిపర్తి రాణి, మట్టా నాంచారయ్య, పంచాయతీ వైస్ ప్రసిడెంట్ లంకా హేమలత లు ప్రశాంగించగా సంఘ సభ్యులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేద్కర్ దీక్ష స్వీకరించిన సీతారామరాజు

ఏపీలో తొలి అంబేద్కర్ దీక్షధారి వరుసగా ఐదవ ఏడాది దీక్ష స్వీకరణ

విశాలాంధ్ర-చల్లపల్లి : రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లేందుకు అంబేద్కర్ పిలుపునిచ్చిన పేబ్యాక్‌టుది సొసైటీ నినాదానికి ప్రాచుర్యం కల్పించే లక్ష్యంతో విశ్రాంత ఈవోఆర్డీ, అంబేద్కర్.. పూలే జాతీయ అవార్డులగ్రహీత దాసి సీతారామరాజు శనివారం వక్కలగడ్డలోని స్వగృహంలో అంబేద్కర్ దీక్షను స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్లో తొలిసారిగా అంబేద్కర్ దీక్షను తీసుకున్న ఆయన వరుసగా ఐదవ ఏడాది అంబేద్కర్ దీక్షను బుద్ధ వందనంతో ప్రారంభించారు. కుటుంబ సభ్యులతో కలిసి అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి దీక్షను స్వీకరించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్ బాబు, ఏబీఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్, సచివాలయ న్యాయశాఖ సహాయ కార్యదర్శి వెలగపల్లి వెంకటేశ్వరరావు, ఢిల్లీ ఏపీభవన్ విశ్రాంత అధికారి కంచర్ల జయరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, వీఆర్వో ఓగిరాలు నాగమల్లేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొక్కిలిగడ్డ మణీప్రభాకరరావు, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, వివిధ వర్గాల ప్రముకులు అల్లూరి బాబూరావు, కేశనకుర్తి శరత్ బాబు , బత్తుల ప్రసాద్, కె.కృష్ణారావు, పుట్టి శ్రీనివాసరావు, పులిగడ్డ మాజీ సర్పంచ్ దాసి హోజిబాబు, విశ్రాంత ఏఈ శంకరరావు తదితరులు సీతారామరాజును అభినందించారు.

10 పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-కూచిపూడి : ఈ నెల 3వ తేదీ నుంచి 18 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు కేంద్రాలను సిద్ధం చేశారు. మొవ్వ మండలంలోని 7 పరీక్ష కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు కలిపి 691 మంది పరీక్ష రాస్తారని మండల విద్యాశాఖ అధికారి నారే పాలెం శివశంకర్‌రావు శనివారం తెలిపారు. ఈ కేంద్రాలకు సంబంధించిన సీఎస్, డి ఓ లు ఆయా కేంద్రాలలో అవసరమైన వనరులు ఏర్పాటు చేశారని, అలాగే ఇన్విజిలేటర్స్ గా నియమించబడిన ఉపాధ్యాయులు సైతం కేంద్రాలకు వెళ్లి రిపోర్ట్ చేసినట్టు తెలిపారు.

నేడు జై భీమ్ దీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జై భీమ్ దీక్షలు ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ నగర డి.సి.పి మోకా సత్యబాబు విచ్చేస్తు న్నట్లు మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన శనివారం విలేకరులకు చెప్పారు. 2 వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు మండల పరిధిలోని పాత ఎడ్లంకలో నిర్వహిస్తున్న జై భీమ్ దీక్షల కార్యక్రమానికి విశిష్ట అతిథిగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు భేతాళ శరత్ కూడా పాల్గోంటాడని, కృష్ణాజిల్లాలోని 200 మంది బాబా సాహేబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జై భీమ్ దీక్ష స్వీకరించేవారికి, అభిమానులకు సవినయంగా ఆహ్వానం పలుకుతున్నట్లు దోవా కోరారు.

IN THE COURT OF THE V ADDL., JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No. 407 of 2020.

Between:
1.Narra Ratna Babu son of Venkateswara Rao, 2.Maganti Vasumathi Chowdary wife of Narra Ratna Babu, Presently residing at 1822,Switch Grass lane,Shakopee, M N 55379, USA, (1 and 2 are rep.,by their in G.P.A.Holder Mr.Narra Venkateswara Rao, Vuyyuru Village and mandal, Krishna) And Two others. **- Plaintiffs.**
And
Vemulagunta Lohitha **- Defendant.**

To:
Mrs. Vemulagunta Lohitha daughter of Krishna Prasad, Hindu, aged about 20 years, Resident of Flat No.C-3, Prapancha Apartments, Madhakoli street, Okkiyampeta, Thoraipakam, Chennai. 600 096. **- Defendant.**

NOTICE:
Please take notice that the plaintiffs are instituted the above suit against the defendant seeking for the relief of permenant injunction restraining the defendant and her men, agents, sevents, followers etc., from ever interfering with the westeren side steps which are of western side of the middle of the apparment and also restraining her from peaceful possession and enjoyment of the plaint B-schedule property by the plaintiff's and not to remove the existing staircase in any manner what so ever etc., reliefs. Along with suit the plaintiffs are also filed **I.A.No.407 of 2020** asking for the relief of Ad-interim injunction pending dispostal of the main suit. Along with the suit the plaintiff filed guardian appointment petition now the defendant was attained majority.

The plaintiff further stated that inspite of send the notice many number of times you did not receive the notice deliberately and willfully evading and avoiding to receive the suit summons Hence, as per the orders of the Hon'ble Court the summons in the suit and notice in the interlocutory application is hereby sent through this paper publication for you apperance in the suit and I.A as well.

Hence, it is hereby informed that the above suit and the petitions are stands **posted to 10-04-2023 (Tenth day of April, 2023)** for your apperance. Therefore your are hereby stated that you will appear before the Hon'ble Court as stated Supra on **10-04-2023 at 10-30A.M** either inperson or through your representative or through Advocate without fail, else the matter will be de cided at your absence as per the provisions of law.

/ By order /

Date of hearing :10-04-2023
Vijayawada, **Ch.Subba Rao.**
Dt: 01-04-2023 Advocate for the plaintiff.
Ajit singh Nagar, Vijayawada,
Mobile : 98482 77646.

జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం : ఎంపీడీఓ

విశాలాంధ్ర-గుడివాడ : రూరల్ మండంలోని మల్లయ్యపాలెం జగనన్న హౌసింగ్ లేఅవుట్‌ను శనివారం ఎంపిడివో వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ బేస్మెంట్ వెయ్యని లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ రూరల్ ఇంఛార్జి హౌసింగ్ ఏ.ఈ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

డాక్టర్ అచ్చన్నను హత్య చేసిన వారికి ఉరిశిక్ష విధించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీ నగర్) : రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులు, హత్యలు, అన్యాయాలను అరికట్టాలని లేకుంటే పెద్దఎత్తున ఉద్య మిస్తామని ఎస్సీ, ఎస్టీ గజిటెడ్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు జగదీష్ హెచ్చరించారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ కడపలో పశుసంవర్ధక శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ అచ్చన్నను పక్కనే ఉన్న ఉద్యోగులే హత్య చేశారని వారిపై హత్య కేసుతో పాటు అట్రాసిటీ కేసు కూడా నమోదు చేసి ఉరి శిక్ష విధించాలన్నారు. సత్వరం న్యాయం జరిగే విధంగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలలోని ఉద్యోగుల పదోన్నతులలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ జీవో నెం 2,5ను సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, నాగమణి, శేకర్ బాబూ, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై ధ్వజమెత్తాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక సీపీఎం కార్యాలయంలో సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావులు మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద విధానాలను ప్రజలలో తెలిసేలా చేయాలని, ఆర్థిక విధానాలు, అధిక ధరలు, నిరుద్యోగం, ప్రయివేటీకరణ, జీఎస్టీతో భారాలు మత మార్పిడిలు, మైనారిటీలపై దాడులు, దళితులపై దాడులు చేస్తున్న బీజేపీ నిరంకుశ పరిపాలనను తిప్పికొట్టేందుకు అందరం సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. రాఫెల్, అదాని కుంభకోణం, రాజ్యాంగంపై దాడి, విదేశాంగ విధానంతో పాటు అమెరికాకు లొంగిపోవడం చాలా దారుణం అన్నారు. మన రాష్ట్రానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న విద్రోహాన్ని ఎలుగెత్తి చూపిస్తూ, ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, పోలవరం, కడప ఉక్కుఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణం. వెనకబడిన ప్రాంతాలకు నిధులు ఇవ్వకపోవడం చాలా దారుణం అన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రయివేటీకరించే ప్రయత్నాలు మనందరం తిప్పి కొట్టాలి అన్నారు. జాతీయ ప్రాజెక్టుగా ఉన్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, పోలవరం నిర్వాసితులకు నిధులివ్వకపోవడం, ప్రజల దృష్టికి వెళ్లేలా ప్రయత్నించాలని వారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రజలపై అదనపు భారాలు మోపడం, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా షరతులు విధించి అదనపు భారాలు మోపడం. ఉదా: విద్యుత్‌ఛార్జీల పెంపు, చెత్తపన్ను, ఆస్తిపన్ను, వ్యవసాయ మోటార్లకు మీటర్లు, తదితర, కేంద్రం రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాలపై పల్లెత్తు మాట కూడా అనకుండా కేంద్ర విధానాలకు మద్దతునిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ప్రజలలో ఎండ కట్టాలని వారు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నిచోట్లా అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేయడం, రెండు పార్టీలు కలిసి అక్కడే సభ నిర్వహించాలని అన్నారు. ఉమ్మడి కరపత్రాలు, పోస్టర్లు రాష్ట్రకేంద్రం నుండి ప్రచురించి అన్ని జిల్లాలకు పంపాలని, జిల్లా స్థాయిలో కూడా రెండు పార్టీలు స్థానికంగా ఎక్కడికక్కడ ఉమ్మడి ప్రోగ్రామ్, కరపత్రాలు వేసి, పట్టణ, మండల, గ్రామ, వార్డు స్థాయిలో వీలైనన్ని ఎక్కువ సభలు నిర్వహించాలి. వాటికి ముందు వీలయినన్నిచోట్ల స్థానికంగా పాదయాత్రలు చేస్తూ, కరపత్రాలు పంచుకుంటూ నేరుగా ప్రజలను కలవాలని వారు విన్నవించారు. ఈ సభలకు, పాదయాత్రలకు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. జిల్లా స్థాయిలో సభలకు హాజరయ్యేందుకు యాత్రలు నిర్వహించడానికి వీలయినన్ని ఎక్కువ దళాలు, ఏప్రిల్ 14-30 మధ్య ఎక్కువ కేంద్రాల్లో ముమ్మరంగా జరిగేటట్లు ముందస్తు ఆలోచన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అద్దాడ ప్రసాద్, సీపీఐ నియోజవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజేష్, నగర కార్యదర్శి బోరా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఒంటిపూట బడులు ... ఆఫ్‌డే స్కూల్స్

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని ఈ నెల 3వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభించడానికి విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. మొవ్వమండలంలో 70 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలులో 5,670 మంది విద్యార్థులు బడులకు రానున్నారు. ఉదయం 7.45గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటలవరకు పాఠశాలలు కొనసాగుతాయి. పదవ తరగతి పరీక్షలు నిర్వహించే కూచిపూడి, పెదసనగల్లు, నిడుమోలు, మొవ్వ, కోసూరు, కాజ హైస్కూల్‌లో విద్యాశాఖ మంత్రి చేసిన సూచనలతో పూర్తిస్థాయి సెలవులు ఉంటాయి.

గన్నవరం నుండి హైదరాబాద్‌కు బసు సర్వీసులు ప్రారంభం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం నుండి హైదరాబాద్‌కు రెండు కొత్త బసు సర్వీసులను ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ శనివారం ప్రారంభించారు. ప్రతి రోజు రాత్రి ఇక్కడ నుండి ఒకటి హైదరబాద్ నుండి ఒకటి బయలు బయలు దేరుతుందని డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీపీ అనగాని రవి సర్పంచి నిడమర్తి సౌజన్య, డిపో మేనేజర్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫెన్సింగ్ క్రీడాకారిణికి సన్మానం

విశాలాంధ్ర-గన్నవరం : కృష్ణాజిల్లా గన్నవరం ఆణిముత్యం ఫెన్సింగ్ క్రీడాకారిణి చిరంజీవి దనాల నాగ ప్రత్యూషకు ఘనసత్కారం జరిగింది. శుక్రవారం రాత్రి విజయవాడ గాంధీనగర్ కాకాని వెంకటరత్నం మెమోరియల్ భవన్ లో జరిగిన క్రీడాకారుల అభినందన సభలో కృష్ణా గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యురాలు శ్రీమతి కల్పలత ,మరియు డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ప్రెసిడెంట్ డి .శ్రీను,పీఆర్.టి.యు రాష్ట్ర సంఘ సలహాదారు ఎం.అచ్యుతరావు తదితరులు చిరంజీవి దనాల నాగప్రత్యూషను సత్కరించారు. కత్తిసాములో కదం తొక్కుతూ, క్రీడారంగానికే వన్నెతెస్తున్న

వేసవి కాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గన్నవరం : ఆయుష్, గూడవల్లి గ్రామాల్లో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వారిచే ప్రతి నెల మొదటి శనివారం నిర్వహిస్తున్న వైద్యశిబిరం ఈ గూడవల్లి సచివాలయం-1లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో కీళ్ళవాతం, గ్యాస్ ట్రబుల్, దగ్గు, జలుబు, చర్మవ్యాధులు, మొదలైన వ్యాధులకు రోగులను పరీక్షించి సుమారు 20 మందికి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కె. సునీత. సిబ్బంది పి. కోటేశ్వరరావు, డి.ప్రదీప్, యోగ టీచర్లు స్వాతి, జగదీశ్, గ్రామ సర్పంచ్ సముద్రవేణి, ఎంఎల్‌హెచ్‌పి శేషకుమారి, ఏఎన్ఎం కె సుజాత, అంగన్వాడి టీచర్ పద్మ, ఆయా, ఈఓ మస్తాన్‌రావు, ఎంపీటీసీ ప్రసాదరెడ్డి, వైసీపీ నాయకులు కొలుసు వేణుగోపాల్ పొదిలి శ్రీనివాస్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీకి ఎమ్మెల్యే వంశీ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గన్నవరం : గర్భిణీకి వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే వంశీ దృష్టికి స్పందించిన ఆయన సొంత నిధులనుండి ఆ మహిళలకు రూ.8 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. బిబిగూడెంకి చెందిన చిట్టి పోతుల ఇందుజా కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన ఎమ్మెల్యే వంశీ మోహన్ దృష్టికి సమాచారాన్ని అందించగా ఆయన వెంటనే స్పందించి తమ పార్టీ కార్యాలయంలో శనివారం గన్నవరం వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు పడమట సురేష్ చేతుల మీదుగా ఆ మహిళకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం సర్పంచ్ డొక్కు వెంకన్నబాబు తెంపల్లి గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు కిరణ్ పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా...

విశాలాంధ్ర-చల్లపల్లి : రోడ్డుప్రమాదంలో తండ్రిని కోల్పోయిన చిన్నారుల విద్యాభ్యాసానికి తండ్రి స్నేహితులు చేయూత అందించారు. బస్టాండ్ సెంటర్కు చెందిన గుడి రాజేష్ జనవరిలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. రాజేష్ ఇద్దరి పిల్లలు స్థానికంగా ప్రవేటు కాన్వెంట్లో విద్యాభ్యాసం చేస్తుండగా, పాఠశాలలో చెల్లించాల్సిన రూ.9వేల ఫీజును మిత్రబృందం బొందలపాటి వీరబాబు, రావి రాజేశ్వరరావులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి రవికుమార్, అదపా రవి పాల్గొన్నారు.

షాదీఖానా అభివృద్ధికి రూ.16 లక్షల

విశాలాంధ్ర-పెడన: పట్టణంలో ప్రధాని రహదారిపై ఉన్న ఉర్దూ ఘర్ కం షాదీఖానాను అత్యాధునిక వసతులతో ఆధునీకరించేందుకు మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తన ఎంపీ నిధులనుండి రూ.16 లక్షలు మంజూరు చేశారు. ఇటీవల ఎంపీ బాలశౌరి మంత్రి జోగిరమేష్‌తో కలిసి పర్యటించినపుడు పట్టణంలోని ముస్లిం సోదరులు పట్టణంలో వివాహాది శుభకార్యాలు చేసుకునే షాదీఖానాలో తగిన వసతులు లేక పడుతున్న ఇబ్బందులను బాలశౌరి దృష్టికి తీసుకొనివచ్చారు. తక్షణమే స్పందించిన ఎంపీ ఆధునీకరణకు కావలసిన నిధులు తన ఎంపీ నిధులనుండి కేటాయించి షాదీఖానాను అభివృద్ధి చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నేడు దానిని నెరవేరుస్తూ 16 లక్షల మంజూరు పత్రాన్ని స్థానిక శాసన సభ్యులు మంత్రి జోగిరమేష్ ఆధ్వర్యంలో ఎంపీ కార్యాలయంనుండి గరికిపాటి శివ ముస్లిం మత పెద్దలకు అందచేశారు. ఈకార్యక్రమంలో పట్టణముస్లిం మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

'జగనన్న గోరుముద్ద'తో విద్యార్థులకు పోషకాహారం

విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్

విశాలాంధ్ర-కూచిపూడి : ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ బృందం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఆకస్మికంగా మొవ్వ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద కోసం సరఫరా చేస్తున్న కోడిగుడ్లను పరిశీలించారు. జగనన్న విద్యాకానుక ద్వారా పిల్లలకు అందుతున్న యూనిఫారం, బుక్స్, బ్యాగులు, బూట్లు తదితర అంశాలను క్షుణంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్దతో విద్యార్థులకు పోషకాహారం ఇస్తుందని, విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు. నాలుగవ తరగతి విద్యార్థులకు తాత్కాలికంగా ఉపాధ్యాయునిగా మారి పలు ప్రశ్నలు వేశారు. సిలబస్‌కు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ నేపథ్యంలో వారికి మరింత ఇంప్రూవ్ అవ్వాలని సూచించారు. ఇదే సమయంలో పాఠశాలలో పనిచేసే ఆయాతో కూడా ఆయన మాట్లాడారు. వారికి పంపిణీ చేస్తున్న జీతాలపై ఆరా తీశారు. రాష్ట్రంలో 86 వేల మంది ఆయాలు పనిచేస్తున్నారని ఒకజిల్లా మినహా మిగిలిన అన్న జిల్లాలోని పాఠశాలలకు ఆయాలకు గౌరవ వేతనాలు పంపిస్తున్నామన్నారు. పాఠశాలలో లెక్కల ప్రయోగశాలను పరిశీలించి గైడ్ టీచర్ (లెక్కల టీచర్)మేక రాణిని, అంశాలు తయారు చేస్తున్న విద్యార్థులను అభినందించి విజిటింగ్ బుక్‌లో ప్రశంసిస్తూ తన అభిప్రాయాన్ని రాశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత్ సింగ్, ఆర్జెడి నాగమణి, డివి ఈవో బి వి ఎస్ ఆర్ ప్రసాద్,డీఈవో తెహరా సుల్తానా, డి వైఈ.ఓ. యు వి సుబ్బారావు, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఈఓ పి ఆర్ డి వీర్ల సీతారామరాజు, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, ఎంఈఓ. నారే పాలెం శివ శంకరరావు, తదితరులు హాజరయ్యారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పింఛన్ హక్కు -ప్రభుత్వ బిక్ష కాదు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందటం వారి హక్కు అది ప్రభుత్వ బిక్ష కాదు అని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసిందని అల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివ గోపాల్ మిశ్రా తెలిపారు. విజయవాడకు ఒక రోజు పర్యటనలో భాగంగా విచ్చేసిన ఆయనకు మజ్దూర్ యూనియన్ నాయకులు, రైల్వే ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు. రైల్వేస్టేషన్ నుండి ర్యాలీగా బయలుదేరి యూనియన్ ఆఫీసుకు తరలివచ్చారు. రైల్వేఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం 2003లో ఆర్డినెన్సు ద్వారా అమలు లోకి తెచ్చిన నూతన పెన్షన్ విధానం అనాటి కమ్యూనిస్టుల ప్రతిఘటన కారణముగా 2011 వరకు చట్టాన్ని రూపొందించ లేక పోయిందన్నారు.అనంతరం బీజేపీ మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు ఆమోదించి పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ చట్టాన్ని తెచ్చిందన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ సి.హెచ్.శంకరరావు మాట్లాడుతూ ఉద్యోగుల పోరాటాలకు తలవొగ్గి హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలులోకి తెచ్చిందన్నారు. ఏపీ జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైల్వే మజ్దూర్ యూనియన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమానికి ఏపీ జేఏసీ అమరావతి సంఘీభావం తెలుపుతుందన్నారు. ఈ సమావేశంలో మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, జోనల్ ట్రెజరర్ మురళీధరన్, సహాయ కార్యదర్సులు ఉదయభాస్కర్, వరప్రసాద్, సరోజినీ రెడ్డి, విజయవాడ డివిజనల్ సెక్రటరీ జి.ఎస్.శ్రీనివాస రావు జోనల్ వైస్ ప్రెసిడెంట్ లీల, పాపారావు, అర్జునరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు.ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పి కెనాల్ కాలువ పూడికతీత : సామినేని

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : గౌరవరం వద్ద శనగపాడు 2 ఎన్ఎస్పి కెనాల్ కాలువ నందు పుడికతీత పనులను రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 4 కి.మీ..వరకు ఈ పూడికతీత తీస్తారని, రెండు, మూడు రోజుల్లో ఈ పనులను పూర్తిచేసి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జడ్పిటీసి వూట్ల నాగమణి,మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు, మాజీ డీసీ ఉపాధ్యక్షులు గుంటుపల్లి వాసు,నాయకులు అన్నబత్తుల శ్రీను,బాల సైదా, ఎం.పి.టి.సి.బరిగెల వెంకటరామయ్య, ధర్మారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కనగాల.శ్రీను, కొనుగొండ్ల కోటేశ్వరరావు, ముళ్ళ పాడు సొసైటి అధ్యక్షులు గూడపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు బాసట వైఎస్సార్ ఆసరా : ఎమ్మెల్యే సింహాద్రి

విశాలాంధ్ర-ఘంటసాల : వైఎస్సార్ ఆసరా పథకం మహిళల ఆర్థిక స్వావలంబ నకు బాసటగా నిలుస్తోందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. వైఎస్సార్ ఆసరా ఉత్సవాలలో భాగంగా ఘంటసాల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం జరిగిన సభలో ఎమ్మెల్యే రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఘంటసాల మండలంలోని 823 పొదుపు సంఘాల్లోని 7908 అక్కాచెల్లెమ్మలకు రూ.6,92,15,520ల మూడవ విడత నిధులను తాజాగా విడుదల చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మూడు విడతల్లో ఒక్క ఘంటసాల మండలంలో రూ.20.76 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా నవరత్నాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిలో ముఖ్యంగా ఆసరా, చేయూత, సున్నావడ్డీ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. మండలం ఇంచార్జి ఏపీఎం బాపనయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ వేమూరి వెంకట్రావు, జడ్పీటీసీ తుమ్మల మురళీ కృష్ణ, ఎంపీపీ వేమూరి రజినీ కుమారి, వైస్ ఎంపీపీలు కుంపటి నాగేంద్రబాబు, మాదెం నాగరాజు, మండల సచివాలయాల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, వైసీపీ మండల కార్యదర్శి దిరిశం పిచ్చేశ్వర రావు, యువనేత చిట్టూరి రమేష్, ఏరియా కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంపీడీఓ కె.వెంకట సుబ్బారావు, తహసీల్దార్ బి.రామానాయక్, ఎస్సై కుడిపూడి శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

బీసీలను నిర్లక్ష్యం చేస్తే తగిన బుద్ధి చెప్తాం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : బీసీలను ఏ రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం చేసినా వారి ఆగ్రహావేశాలలో కొట్టుకుపోతారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ బోను దుర్గ నరేష్ హెచ్చరించారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు జనాభా లెక్కల ప్రకారం అన్నీ రంగాల్లో రావలసిన సీట్లు,రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.తమ న్యాయ పరమైన కోర్కెలు నెరవేరే వరకు ఢిల్లీలో నిరసనలు కొనసాగిస్తామన్నారు.బీసీల జనగణన జరగాలని ఢిల్లీలో ఈ నెల 3,4 తేదీలలో నిరసనలకు పిలుపు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ మెండే జ్యోతి,ఎన్.టీ.ఆర్ జిల్లా అధ్యక్షులు వరప్రకాష్, యువజన విభాగం నగర అదక్షులు కిరణ్,ప్రచార కమిటీ సభ్యులు దినేష్,నగర మహిళ అధ్యక్షురాలు యస్.కే.నాగుర్ బి,యస్ కే.తాహిరా,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం : ఆర్జేడీ ఉమారాణి

విశాలాంధ్ర-బంటుమిల్లి : గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలు, ఆకు కూరలు పౌష్టికాహారంగా తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆర్జేడి ఉమారాణి అన్నారు. బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో స్థానిక స్త్రీ శక్తి భవనంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార విలువలపై శనివారం అవగహన కార్యక్రమాన్ని స్త్రీ శిశు సంక్షేమ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు ప్రాంతీయ పథక సంచాలకులు (ఆర్జేడి) ఉమారాణి పాల్గొని మాట్లడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లి పాత్ర ప్రముఖమైనదన్నారు. వైఎస్సార్ కిట్లలో ఒక కిలో రాగిపిండి, కిలో జొన్నపిండి, కిలో అటుకులు, పావుకిలో ఎండి ఖర్జురము, పావుకిలో చిక్కీలు, పావుకిలో బెల్లం ఉంటాయన్నారు. గర్భిణీలకు, బాలింతలకు క్షున్నంగా వివరించి సంపూర్ణ పోషణ కిట్లను, బాలమృతం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలివెలచిన బాబు, జడ్పిటీసి మలిశెట్టి వెంకటరమణ, ఎంపిడిఓ జె స్వర్ణభారతి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సముద్రవేణి, ఎసిడిపిఓ సుధారాణి, వైద్యాధికారి పవన్, ఎపిఎం శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ నాగలక్ష్మి, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

నిబద్ధత గల నేత శేఖర్‌బాబు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్) : క్రమశిక్షణ నిబద్ధత కలిగిన నేత కొరగంజి శేఖర్‌బాబు అని సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు అన్నారు. శేఖర్ బాబు 18వ వర్ధంతి సందర్భంగా పటమట రామలింగేశ్వర నగర్ తిమ్మరాజు అప్పారావు గ్రంథాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేఖర్ బాబు నగర కార్యదర్శిగా పని చేస్తూ సుమారు 70 ట్రేడ్ యూనియన్ సంఘాలను స్థాపించి కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేశారన్నారు. విజయవాడ నగరంలో సీపీఐ పార్టీ బలపడ్డానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ పార్టీని ముందుకు తీసుకువెళ్లిన ఘనత శేఖర్‌బాబుకు దక్కుతుందని కొనియాడారు. తొలుత ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్ ఆంజనేయులు శేఖర్ బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీపీఐ నాయకులు వీరంకి గోపాలరావు, నగర కార్యవర్గ సభ్యులు దోనేపూడి సూరిబాబు, 9, 14 డివిజన్ కార్యదర్శి లంక ప్రసాద్, బంకపల్లి త్రిమూర్తులు, ఎన్. అంకరాజు, పి. యేసు, బి దుర్గారావు, జి సైదులు, బి అంజి, కె ఆదినారాయణ, రెడ్డి ,తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

కొరగంజి శేఖర్‌బాబు సేవలకు పునరంకితమౌదాం : దోనేపూడి

కొరగంజి శేఖర్ బాబు చేసిన సేవలకు మనమంతా పునరంకితమౌదామని సీపీఐ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. సీపీఐ 53వ డివిజన్ కమిటీ అధ్వర్యంలో శేఖర్ బాబు 18వ వర్ధంతి కార్యక్రమం నగర కార్యవర్గ సభ్యులు డివిజన్ ఇంచార్జి కొట్టు రమణారావు అధ్యక్షతన కొత్తపేట చేపల మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముందుగా దొనేపూడి శంకర్, సీనియర్ మహిళా సమైఖ్య నాయకురాలు కొరగంజి దుర్గాంబ శేఖర్ బాబు చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దోనేపూడి శంకర్ మాట్లాడుతూ శేఖర్ బాబు నగర ప్రజలకు సుపరిచితుడని, హనుమంతరాయ మార్కెట్ స్థాపన కోసం, వ్యాప్తి కోసం నగరపాలక సంస్థ పై శేఖర్ బాబు తదితరులు చేసిన పోరాటాలు, ఒత్తిడి తెచ్చిన నేపథ్యంలో నేడు అధునాతనమైన మార్కెట్ ఏర్పడిందన్నారు. రెడ్ ఫ్లాగ్ యూనిట్ వ్యవస్థాపకులుగా, కార్మిక నాయకుడిగా కార్యకర్తల గుండెల్లో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్నారన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలతో ముందడుగులు వేస్తున్నారన్నారు. మోడీ అదాని వారసుడిగా అంబానీకి దత్త పుత్రుడుగా ఉంటూ మన దేశంలో ఏ ప్రధాని చేయనంత అప్పులు చేసిన ఘనుడుగా నరేంద్ర మోడీ నిలిచారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చెయ్యడంలోనూ, రాహుల్ గాంధీ అర్హత పోయిన నేపథ్యంలో విపక్షాలన్నీ ఏకమైన పరిస్థితి నేడు వుందన్నారు. తెలిపారు.

రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి సొంత బాబాయి హత్య కేసులో ముద్దాయిగా ఇరుక్కునే పరిస్థితి నెలకొందన్నారు. అందుకే ఉభయ కమ్యూనిస్టుల అధ్వర్యంలో ఈ నెల 14 నుండి 30 వరకు మోడీ హటావో దేశ్ కి బచావో ప్రచార ఆందోళన కార్యక్రమం చేపట్టిందని ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములు అవటం ద్వారా శేఖర్ బాబు కి నిజమైన నివాళులు అర్పించినవారమవుతాం అన్నారు. అనంతరం స్థానిక పేదలకు 400 మందికి మజ్జిగ, పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడియ్య, పంచదార్ల దుర్గాంబ, నగర కార్యవర్గ సభ్యులు డి సూరి బాబు, , 37వ డివిజన్ కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు, 51వ డివిజన్ కార్యదర్శి సోమేశ్వరరావు, డివిజన్ మహిళా సమైక్య కార్యదర్శి బి ఝాన్సీ లక్ష్మి, కొట్టు విజయలక్ష్మి, డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు పొట్లూరి చిన్న, ముఠా కార్మిక సంఘం నాయకులు బి సత్యనారాయణ, వైసీపీ నాయకులు కొరగంజి భాను, ప్రజా సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శేఖర్ బాబు మరణం కార్మిక లోకానికి తీరనిలోటు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కొరగంజి శేఖర్‌బాబు వర్ధంతి సీపీఐ నగరసమితి ఆధ్వర్యంలో పాతబస్తీ లెనిన్‌భవన్ వద్ద నగర పార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా శేఖర్‌బాబు చిత్రపటానికి నగరపార్టీ సీనియర్ నాయకులు కొరగంజి దుర్గాంబ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగరపార్టీ కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ. కమ్యూనిస్టు నేత తమ్మిన పోతురాజు స్ఫూర్తి తోటి శేఖర్‌బాబు అంచెలంచెలుగా కమ్యూనిస్టు కార్యదర్శిగా, కార్మిక సంఘాల నాయకుడిగా ఎదిగారని, నగరంలో 70 కార్మిక సంఘాలను ఏర్పాటు చేశారని అన్నారు. కార్మిక హక్కులు, చట్టాలను అమలుచేసిన పద్ధతిలో పోరాటాలు, ఆశయ సాధన కోసం కమ్యూనిస్టులు పనిచేయాలి. కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమానికి ముందు తీసుకొని వెళ్లి కొరగంజి ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి కార్మికులకు అన్యాయం చేస్తున్న తరుణంలో శేఖర్‌బాబు లాంటి వారు లేకపోవటం కార్మిక వర్గానికి తీవ్రనష్టం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శి వర్గసభ్యులు మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, నగర కార్యవర్గ సభ్యులు డి.వి.రమణబాబు, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, తూనం వీరయ్య, ఈమని దాము, కొడాలి ఆందరావు, ఓర్సుభారతి, దోనేపూడ్ సూరిబాబు, లింగాబత్తుల శివకుమార్, దుగ్గిరాల సీతారావమ్మ, బుద్దే రాజా, పడాల కనకారావు, సయ్యద్ సుభానీ, అంబడిపూడి మోహన్ కుమార్, కొండపల్లి కృష్ణ, కాట్రగడ్డ వాసు, కంచర్ల నాగేశ్వరరావు, ఆర్ మైఖేల్, ఎస్.వి.రమణ, పగిడికత్తుల రాము, గూడేల జనార్ధన్, శీలం సోమేశ్వరరావు, బెవర శ్రీనివాసరావు, చింతాడ పార్వతి, మొగడ కరుణాకర్, రాచాకుల శ్రీనివాస్, దుర్గాసి రవణమ్మ, గాడి రాము, పి.రాణి తదితరులు పాల్గొన్నారు. నగర పార్టీ కార్యదర్శి వర్గసభ్యులు తాడి పైడియ్య వందన సమర్పణ చేశారు. ముందుగా నగర ప్రజానాట్య మండలి అధ్యక్షులు ఎస్.కె. నజీర్ విప్లవ గేయాలు ఆలపించారు.

కార్మిక ప్రజాసంఘాల బలోపేతంలో కొరగంజిది కీలక పాత్ర

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : కార్మిక ప్రజాసంఘాల బలోపేతంలో కొరగంజి శేఖర్‌బాబుది కీలకమైన పాత్రని సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు సంగుల పేరయ్య పేర్కొన్నారు. దివంగత నేత కొరగంజి శేఖర్‌బాబు 18వ వర్ధంతి కార్యక్రమం చలసానినగర్‌లోని సిద్ధెం కృష్ణారెడ్డిభవన్ వద్ద సీపీఐ 17,18 డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలకు అనేక సేవలందించిన ప్రజా కార్మిక నేత అయిన శేఖర్‌బాబు నాడు భారత కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శిగా నగర ప్రజల సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయవాడ నగర ప్రజల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. పార్టీని బలోపేతం చేస్తూ 2006 ఏప్రిల్ 1వ తేదీన జరిగిన ప్రమాద సంఘటనలో ఆయన అశువులు బాసి, అమరులయ్యారన్నారు. తొలత పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ హమాలీల యూనియన్‌లో బాధ్యతలు వహించి, పదవీ విరమణ చేసిన కార్మిక నాయకుడు గుంజా గోపాలం, శేఖర్‌బాబు చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కార్యదర్శి సయ్యద్ సుభానీ, 17, 18 డివిజన్‌ల సహాయ కార్యదర్శులు కూరాకుల స్టాలిన్, గుంజా క్రాంతి కుమార్, గంగవరపు వెంకట కొండారెడ్డి, 18వ డివిజన్ కోశాధికారి పాశం ఆంజనేయులు, బ్రాంచి కమిటీ సభ్యులు షేక్ నజీర్, మహంకాళి జగన్నాధం, పార్టీ నాయకులు షేక్ బాబూలాల్, ఉస్తేల రాహేల్‌బాబు, మేడెబోయిన వెంగళరావు, పత్తిపాటి జాషువా, పార్టీ సభ్యులు కొరగంజి శేఖర్‌బాబును స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో

మౌలిక వసతులు కల్పించాలి

ఎండల తీవ్రత దృష్ట్యా తక్షణమే ఆఫ్‌డే స్కూల్స్ ప్రారంభించాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ : పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర కార్యదర్శి ఎం సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక దాసరి భవన్ నందు శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలైన ఫ్యాన్లు ,లైట్లు ,బెంచులు, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ఎండ తీవ్రతలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఒంటిపూట బడులు ప్రారంభించాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి ఏ. చందు, నాయకులు ఇ. అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మను దర్శించుకున్న చైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలులోని చైతన్య టెక్నోస్కూల్ 10వ తరగతి విద్యార్థులు శనివారం తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పదోవ తరగతి పరీక్షలు భాగ రాసి పాస్ అయే టట్లు దీవించును తల్లి అన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు. విద్యార్థులు. స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

నరేగా పనుల పరిశీలన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలంలో జరుగు తున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం(నరేగా) పనులను శనివారం ఉన్నతాధికారులు పరిశీలించారు. స్థానిక వికాస్ కళాశాల వెనుక ఉన్న వ్యవసాయ భూముల్లో జరుగుతున్న సప్లైఛానల్‌కు చేస్తున్న పనులను, మండలంలోని మరికొన్ని గ్రామాల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆర్థిక సంవత్సరం ముగిసిన నేపథ్యంలో పనులు పరిశీలిస్తున్నట్లు పరిశీలనలో పాల్గొన్న డ్వామా పీడీ సునీత, ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ తెలిపారు. వీరితోపాటు నరేగా ఏపీఎం అనూరాధ, ఈవోఆర్డీ ఝాన్సీలక్ష్మి తదితరులు ఉన్నారు.

డ్రెయిన్‌కు వేసిన అడ్డుకట్టలు వెంటనే తొలగించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : న్యూ రాజరాజేశ్వరీపేట రైల్వేలైన్ సమీపంలో రైల్వే శాఖ 3వ ట్రాక్ నిర్మాణ పనులతో మేజర్ అవుట్‌పాల్ డ్రెయిన్‌కు వేసిన అడ్డుకట్టలు వెంటనే తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. న్యూ రాజరాజశ్వరిపేట రైల్వే గేటు నుండి సుబ్బరాజు నగర్ వరకు కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రెయిన్‌కు అడ్డుకట్టలు వేయటంతో వన్‌టౌన్, పాత రాజరాజేశ్వరిపేట ముంపుకు గురవుతుందని, ప్రధాన డ్రెయిన్ ప్రవాహానికి ఆటంకంగా ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. రైల్వే డిపార్ట్మెంట్‌తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న మట్టి కాలువ స్థానంలో ఆర్‌సీసీ కాలువ నిర్మాణానికి అంచనాలు తయారుచేయాలని తెలిపారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, ఈఈలు వీ.శ్రీనివాస్, నారాయణమూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ జుబిన్ శిరన్‌రాయ్, హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు, అశోక్ రైల్వే ఏడీఇఎన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గంపలగూడెం : వెలుగు కార్యాలయంలో వైయస్సార్ ఆసరా పథకం 3వ విడత 13 కోట్ల 7 లక్షల 8000 రూపాయలు 1601 స్వయం సహాయక కేంద్రాలకు చెక్కులను శనివారం ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోట శ్యాముల్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చావా వెంకటేశ్వరరావు, మహిళా సమాఖ్య నేత వెదురు లింగమ్మ, ఏపీఎం జొన్నలగడ్డ నాగరాజు, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

నాగుల్‌మీరా వైద్యానికి సురేష్‌బాబు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కంచికచర్ల : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్క బజారులో నివసిస్తున్న షేక్ నాగులుమీరా చికిత్సకు ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబువారి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఇంటికి వెళ్ళి అతని పరిస్థితి తెలుసుకొని, వారికి ధైర్యం చెప్పారు. అతని ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించి చికిత్సను చేయించాలని, ఏమైనా అవసరం ఉంటే ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావుతో ఫోన్ చేయిస్తానని, అధైర్యపడవద్దు అని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రంథి ఆదిత్య ఉప్పు స్వామి,జోన్నల శ్రీనివాస రావు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

9, 14 డివిజన్లలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : తూర్పు నియోజకవర్గంలోని 9, 14 డివిజన్లలో దర్శిపేటలో నగర పాలక సంస్థ యూసీడీ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తూర్పు నియోజక వర్గం వైసీపీ ఇన్‌చార్జి దేవినేని అవినాష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 14 వ డివిజన్ కార్పొరేటర్ చింతల సాంబశివరావు, యూసీడీ పీవో శకుంతల, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, సీడీవో, సీవో, డబ్యూడబ్యూడీఎస్, ఆర్‌పీలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా..

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మహిళా ఆర్థిక స్వాలంబనే లక్ష్యంగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని అమలు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా మహిళల కళ్లలో ఆనందం చూడాలన్నదే సీఎం ఆకాంక్ష అని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా నగరంలోని 9, 14వ డివిజన్‌ల మహిళా లబ్ధిదారులకు మూడవ విడత ఆసరా ఆర్థిక సహాయం చెక్‌ను శనివారం పటమట గులాబితోటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, తూర్పు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్‌లు మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం వైఎస్సార్ ఆసరా పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 2019 ఏప్రిల్ 11 నాటికి స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు తీసుకున్న రుణాన్ని నాలుగు విడతలుగా ఆర్థిక సహాయంగా మహిళలకు ఆసరా కల్పించారన్నారు. జిల్లాకు చెందిన 3లక్షల 20 వేల మంది మహిళలకు ఆసరా ద్వారా లబ్ధి చేకూర్చగా విజయవాడ నగరానికి చెందిన 93 వేల మంది మహిళలు లబ్ది పొందుతున్నారన్నారు. నగరానికి చెందిన 92,980 మంది స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆసరా పథకం ద్వారా రూ.81,60,34,948 ఆర్థిక సహాయంగా ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థిక సహాయాన్ని మహిళలు ఆర్థిక పురోగతికి వినియోగించుకోవాలని సూచించారు. పేదల సొంత ఇంటి కల నేరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇంటి స్థలాన్ని మంజూరు చేసి గృహనిర్మాణానికి రూ.1.80 లక్షలు ఆర్థిక సహాయం కింద అందించి మరో రూ.35వేలు బ్యాంకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ మహిళ ఆర్థిక పురోగతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. వార్డు సచివాలయం ద్వారా అర్హులైన లబ్దిదారులను గుర్తించి సంక్షేమ ఫలాలను పారదర్శకంగా అమలు చేస్తుందన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా, యూసీడీ పీవో శకుంతల, తహశీల్దార్ ఎం.వెంకట్రామయ్య, కార్పొరేటర్ చింతల సాంబయ్య, స్థానిక నాయకులు ఈశ్వరరావు, గద్దె కళ్యాణ్, స్వయం సహాయక సంఘ నాయకులు పాల్గొన్నారు.

క్రెడాయ్ విజయవాడ చాప్టర్‌కు నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-విజయవాడ : రియల్ ఎస్టేట్ రంగంలో విశేష పాత్ర పోషిస్తున్న క్రెడాయ్ విజయవాడ చాప్టర్‌కు నూతన కార్యక్రమం ఎన్నికూయింది. ఈ మేరకు నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంబీఐ డీజీఎం కె.రంగరాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రియల్ ఎస్టేట్ డెవలె పర్స్‌కు, వినియోగదారులకు క్రెడాయ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఏపీ సీఐఐ చైర్మన్ ఎం.లక్ష్మీప్రసాద్, ఏపీ క్రెడెయ్ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, అధ్యక్షులు వై.వి.రమణరావు తదితరులు హాజరైయ్యారు. ఎన్నికల అధికారిగా టి.హనుమంత రావు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులుగా ప్రమాణస్వీ కారం చేయించారు. కొత్తగా ఎన్నికైన క్రెడెయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షులు డి.రాంబాబ మాట్లాడుతూ నగరంలోని దినదినాభివృద్ధి జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంలో క్రెడెయ్ తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తుందన్నారు. దాంలో సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించటం జరుగుతుందన్నారు.

నూతన కార్యవర్గం వివరాలు: అధ్యక్షులు-డి.రాంబాబు, ఉపాధ్యక్షులు-సి.సతీష్‌బాబు, కె.శాంతారామ్ ప్రసాద్, కె.రఘురామ్, ప్రధాన కార్యదర్శి-వి.శ్రీధర్, సహాయ కార్యదర్శులు- జి.సత్యసాయిరామ్, బి.కేశవ చంద్ర(చందు), బి.పవన్‌కుమార్, కోశాధికారి- టి. వంశీకృష్ణ. కార్యవర్గ సభ్యులు- మహేంద్రదేవ్, వి.శ్రీనివాస్, టి.నాగభూషణం, ఎం.సుధాకర్, ఎస్‌కె.షామ్యూద్దీన్ రాజా, ఎ.వరుణ్‌కుమార్ రెడ్డి, టి.రాహుల్, వై.రవితేజ, టి.ప్రభు శశాంక్, ఆర్.సుధాకర్ ఉన్నారు.

ఎన్‌హెచ్ విస్తరణ, రైల్వే ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ, రైల్వే ప్రాజక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నూపుర్ అజయ్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. విజయవాడ-గుండుగొలను జాతీయ రహదారి బెంజ్‌సర్కిల్ ఫ్లైఓవర్ సర్వీస్‌రోడ్డు, రైల్వే ప్రాజెక్టు నిర్మాణ పనుల ప్రగతిని శనివారం జేసీ స్థానిక కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ, జాతీయ రహదారుల శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ -గుండుగొలను జాతీయ రహదారి ఎన్‌హెచ్-5 విస్తరణలో భాగంగా సేకరించిన భూములకు సంబంధిత భూ యజమానులకు నష్టపరిహారాన్ని త్వరితగతిన పంపిణీ చేయాలని విజయవాడ సబ్ కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో కే.మోహన్‌కుమార్, సబ్ కలెక్టర్ అతిది సింగ్, తిరువూరు, నందిగామ ఆర్‌డీవోలు వైవీ.ప్రసన్నలక్ష్మి, ఏ.రవీంద్రరావు, భూసేకరణ విభాగ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్, కలెక్టరేట్ డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, నేషనల్ హైవేస్ అధికారులు, ఆర్ అండ్ బీ ఇఇలు, ఆయా మండల తహశీల్దార్లు పాల్గొన్నారు.

సీపీని కలిసిన బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు

విశాలాంధ్ర- విజయవాడ (క్రైమ్): సీపీని మర్యాదపూర్వకంగా నూతనంగా ఎన్నికై న బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు నగరంలో జరిగిన బెజవాడ బార్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా కె.బి.సుందర్ గెలుపొందిన వర్గం ఈ సందర్భంగా శనివారం సీపీ కాంతి రాణా ను మర్యాదపూర్వంగా కలిశారు. ఉపాధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జన్ను శ్రీధర్, జాయింట్ సెక్రటరీ నరహరిశెట్టి జ్యోతి, లైబ్రేరియన్ ఆకుల పాండురంగ విటల్ , కోశాధికారి బత్తుల వెంకటేశ్వర్లు, లేడీస్ సెక్రటరీ పెనుమాల జయలక్ష్మి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ పగడాల ఆంజనేయులు, ఇతర న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. కాంతి రాణా టాటా నూతనంగా ఎన్నిక కాబడిన బార్ అసోసియేషన్ న్యాయవాదులను అభినందించారు.

చెరువులో పడి బాలుడు మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): చెరువులో పడి బాలుడు మృతి చెందిన ఘటన శనివారం పాయకాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం వాంబే కాలానికి చెందిన ఉప్పతల దుర్గాప్రసాద్(8) అదే ప్రాంతానికి చెందిన మరో ముగ్గురు బాలలతో కలిసి వైఎస్సార్ పార్క్ చెరువు ఆదుకునేందుకు వెళ్లారు. నలుగురు కలిసి చెరువులో దిగారు. ముగ్గురు పైకి వచ్చాయగా ప్రమాదవశాత్తు దుర్గాప్రసాద్ చెరువులో మరణించాడు. ఈ ఘటన పై పోలీసులు వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సాగునీటి కాలువలో రసాయన వ్యర్థాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రైతులు వ్యవసాయం, పశువుల తాగునీటికి ఆధారపడుతున్న ఎన్ఎస్పీ ఎడమకాలువల్లో రసాయనిక వ్యర్థాలు కలిపి, కలుషితం చేస్తున్న వ్యక్తులను రైతులు శనివారం పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, విస్సన్నపేట మండలంలో పారుతున్న ఎన్ఎస్పీ ఎడమకాలువ మూడవజోన్ ప్రధాన కాలువను కొందరు వ్యక్తులు గత కొంతకాలంగా రసాయనిక వ్యర్థాలు, యాసిడ్లు పోసి, నీటిని విషతుల్యం చేస్తున్నారు. నీటిలో ఉన్న చేపలు మరణించటంతోపాటు, నీటిని తాగిన పశువులు మృత్యువాతకు గురవ్వటం, కాలువకు సమీపంలో ఉన్న భారీవృక్షాలు సైతం మాడిపోవటం జరుగుతోంది. ఈ విషయమై ఆందోళనకు గురైన రైతులు గతంలో విస్సన్నపేట ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ, ఎన్నెస్పీ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయగా, వారు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, రసాయనిక వ్యర్థాలతో కలుషితం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు కొందరు రైతులు నేరుగా పోలీసులకు ఫిర్యాదులు చేశారు. సుమారు రెండు, మూడు సంవత్సరాలుగా అధికారులకు ఫిర్యాదులు చేసినా ఆగని దందాను తామే అడ్డుకోవాలని పలు గ్రామాల రైతులు నిర్ణయించారు. ఈ మేరకు రాత్రి సమయాల్లో కొందరు వ్యక్తులను కాలువ కట్టలపై కాపలా ఉంచినట్లు వివరించారు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తెలంగాణా రాష్ట్రం నుంచి వచ్చిన ఒక ట్యాంకర్ లారీతో కొందరు వ్యక్తులు కాలువలోకి వ్యర్థాలను వదిలే ప్రయత్నం చేస్తుండగా, అడ్డగించారు. ఈ క్రమంలో ముఠాకు చెందిన కొందరు పరారయ్యారని, వారికి సహకరిస్తున్న ఒక స్థానిక వ్యక్తిని, మరికొందరిని లారీతో సహా అదుపులోకి తీసుకుని, పోలీసులకు సమాచారమందించారు. విస్సన్నపేట పోలీసులు లారీని, ఘటనకు సంబంధించిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని, విచారణ చేపట్టారు. వీరిని కాపాడేందుకు కొందరు రాష్ట్ర ప్రముఖులు, రాజకీయ నేతలు పోలీసులతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL DISTRICT JUDGE, HOSUR
O.S. No. 243/2021

Plaintiff:
Chenna Reddy @ Chennakrishna Reddy, S/o Munisamy Reddy, # Kempatti Village, Muthur Post, Denkanikottai Taluk, Krishnagiri Dist.
-Vs-
Defendant No. 11
Pambi Neeraja, W/o Badigam Sambi Reddy, Residing at D.No.32-15-108/1, F-8, Vysya Bank Apartments, Dasari Lingaiah Street, Mogularajapuram, Vijayawada-520 010, Andhra Pradesh.

NOTICE
Please take notice that the above suit O.S. No. 243/2021 is posted to 21.04.2023 for your appearance. If you fail to appear before the Honorable Additional District Judge, Hosur at **10.00 AM on 21.04.2023,** the Honorable Court will pass an exparte order against you which please note.

By Order of the Court

Advocate for Plaintiffs:
G. Narayana, S. Dhanunjaya
Advocates and Legal Consultants
D.No. 44, 2nd Cross, Uma Shankar Nagar, Hosur (TK), Krishagiri Dist.
Ph: 8508720033.

IN THE COURT OF THE HON'BLE PRI JUNIOR CIVIL JUDGE AT : VIJAYAWADA
O.S.60/2020

Between :
M/s. Lakshmi Finance Pvt Ltd., Rep.by Kamaja YesuRatnam - Plaintiff
AND
Dasari Manikanta and Others - Defendants

To,
D2
Peram Umachalapathi, S/o. Kesava Rao, 35 yrs, R/o. M-2, Block No : 24, Sf-3, Vambay Colony, Singh Nagar, Vijayawada. Krishna Dt - 520015

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో రెండవ ప్రతివాదికి పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు **ది.4-4-2023వ తేదీన ఉదయం గం॥ 10.30ని॥లకు** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీకోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 04-04-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఐ.వెంకటేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్,
విజయవాడ -2
సెల్ : 9848150815.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : VIJAYAWADA
O.S.349/2020

Between :
M/s. Lakshmi Finance Pvt Ltd., Rep.by G. Suresh - Plaintiff
AND
Mudi Kishore Kumar and Another - Defendants

To,
ప్రతివాది నెం :1 **Mudi Kishore Kumar, S/o. Krishna,** 40 yrs, R/o. Block No : 8, FF2 Colony, YSR Colony Jakkampudi, Vijayawada. Krishna - Dt 520012
ప్రతివాది నెం :2 **Badugu Reddaiah, S/o. Naga Bhushanam,** 42 yrs, R/o. Block No : 163, FF3 YSR Colony, Jakkampudi, Vijayawada. Krishna - Dt 520012

పై నెంబరు దావా ప్రొసీడింగ్స్‌లో ఒకటవ మరియు రెండవ ప్రతివాదికి వాది పంపిన నోటీసులు అందకపోవుట వలన పై తెలిపిన కోర్టు నందు **ది.3-5-2023వ తేదీన గలదు. కావున మీరు ది.3-5-2023వ ఉదయం గం॥10.30ని॥లకు** ప్రత్యక్షంగా గానీ, వకీలుద్వారా గానీ హాజరు కావలెను. అట్లు కానిచో సదరు దావా ప్రొసీడింగ్స్ మీ పరోక్ష మందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 03-05-2023

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఐ.వెంకటేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్,
విజయవాడ -2
సెల్ : 9848150815.

గర్భిణిలు, బాలింతలు, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గర్భిణిలు, బాలింతులు, శిశువుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపాలను నివారించి ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పోషన్ పఖ్వాడా ద్వారా చిరు ధాన్యాలు, ఆకుకూరలతో పౌష్టికాహారం, వంటకాలపై అవగాహన కల్పిస్తునట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. పోషన్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా శనివారం సింగ్‌నగర్ షాదీఖానాలో మహిళ శిశు సంక్షేమ శాఖ నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే విష్ణువర్ధన్ ముఖ్య అతిధులుగా హాజరై మహిళలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10,313 మంది గర్భిణీ స్త్రీలు, 10,073 మంది బాలింతలకు, 7 నెలల నుండి మూడేళ్ళ వయస్సు కలిగిన 49,330 మంది చిన్నారులకు, మూడేళ్ళ నుండి ఏడేళ్ళ వయస్సుగల 21,777 చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు గర్భం దాల్చిన 4వ నెల నుండి శిశువులో మెదడు ఎదుగుదల ప్రారంభమవుతుందన్నారు. ఆ సమయంలో గర్భిణి స్త్రీ కార్బోహైడ్రేట్స్, విటమిన్స్, మినరల్స్ తీసుకోవాన్నారు. మెదడు ఎదుగుదలకు అవసరమైన గ్లూకోజ్‌తో పాటు పౌష్టికాహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డకు ఆరోగ్య వంతమైన జన్మనిచ్చే అవకాశం ఉంటుందని, ఆరోగ్యానికి హానికరమైన జంక్‌ఫుడ్స్‌కి దూరంగా ఉండి ఆకుకూరలు, చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలన్నారు. కౌమార బాలికల్లో రక్తహీనతను నివారించేందుకు సంక్షేమ వసతి గృహాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషన్ కిట్లతో పాటు తాటి బెల్లం పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలితల్లో నీరసం, ఆలసట, ఆయాసం, జుట్టు రంగు మారడం, కళ్లు తెల్లగా ఉండటం, కాళు ్ళవాపు, తిమ్మిర్లు లక్షణాలుంటే తక్షణమే చికిత్స చేయించుకోవాలన్నారు. రాగులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలను ఉపయోగించి పౌష్టికాహారం తయారిపై లఘు చిత్రాన్ని నిర్మించి మహిళల వాట్సాప్‌లో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, కార్పొరేటర్ ఎండి. షహినా సుల్తానా, మహిళ శిశు సంక్షేమ శాఖ పీడీ జీ.ఉమాదేవి, సీడీపీవోలు టీ.నాగమణి, జీ.మంగమ్మ, డీ.జోత్స్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, పాల్గొన్నారు.

పి.టి.ఉషకు ఘన స్వాగతం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్: నగరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జేబిటీఓ అహింస రన్ కు నగరానికి చేరుకున్న ఇండియన్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పిటి ఉషకు ఆంధ్ర ప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ (రిజిస్టర్ నెంబర్ 175/1961) ప్రధాన కార్యదర్శి కేపి.రావు, అథ్లెటిక్ అసోసియేషన్ ఆకుల రాఘవేంద్రరావు, జూడో అసోసియేషన్ నామిసెట్టి వెంకట్ లు శనివారం గన్నవరం ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు.

సెంట్రల్ జోన్ కబడ్డీ టోర్నీలో అమ్రిత సాయి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కంచికచర్ల : మండలం పరిటాల సమీపం లోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జె.యన్.టి.యు కాకినాడ నిర్వహించిన సెంట్రల్ జోన్ కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా ఎ.ఎమ్. శశిధర్ తెలియ చేసారు. గుడ్లవల్లేరు వేదిక గా, జె.యన్.టి.యు కాకినాడ నిర్వ హించిన సెంట్రల్ జోన్ కబడ్డీ పోటీల లో మొత్తం 5 జిల్లాల నుండి 60 టీమ్స్ పోటీ పడగా, అమ్రిత సాయి కబడ్డీ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయి లో సత్తా చాటటం గర్వ కారణం అని కళాశాల సెక్రటరీ %ట% కరస్పాండెంట్ శ్రీ కె. రామ్మోహన రావు తెలియ చేసారు. ఈ పోటీలలో మొదటి స్థానం కైవసం చేసుకున్న అమ్రిత సాయి కళాశాల కబడ్డీ టీం మెంబెర్స్ కు, టోర్నమెంట్ నిర్వాహకులు ప్రశంస పత్రాల తో పాటు విన్నింగ్ కప్ అందజేశారు. ప్రిన్సిపాల్ డా ఎం యమ్.శశిధర్ మాట్లాడుతూ తమ కళాశాల లో విద్యార్థులకు అకాడమిక్స్ తో పాటు క్రీడల లో కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని , దీని ఫలితంగా అద్భుత విజయాలు సాధించటం తో పాటు యూనివర్సిటీ స్థాయి లో రాణిస్తున్నామని తెలిపారు. గెలుపొందిన కబడ్డీ టీం విద్యార్థులను సెక్రటరీ %ట% కరస్పాం డెంట్ శ్రీ కె. రామ్మోహన రావు, ప్రిన్సిపాల్ డా ఎం యమ్.శశిధర్, అకాడమిక్ డైరెక్టర్ డా ఎం పి. చిరంజీవి, ఫీజికల్ డైరెక్టర్స్ పి.శ్రీని వాస రావు, పి. శివ రామ కృష్ణ, అన్ని విభాగాల అధిపతులు అభినందించారు.

వైభవంగా వసంతోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : శ్రీరామనవమి సందర్భంగా కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామస్వామి దేవస్థానంలో వసంతోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీరామ నవమి వేడుకలలో నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం చూర్ణోత్సవం, వసంతోత్సవం పూర్ణాహుతి, సాయంత్రం బలిహారణ, ధజావరోహణ, అశ్వవాహనోత్సవ చోరసంవాదములు తదితర కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు (పిసి), గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, బంక హనుమంతరావు,తమ్మిన సూర్యకుమారి, పసుకు రమ,ఈది ఎల్లా రాజారావు ,పోతిన వెంకట ధర్మారావు , ఈది ఎల్లారావు ,భోగవల్లి శ్రీధర్, పిళ్ళా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు, బెవర సాయి సుధాకర్, కామందుల నరసింహారావు, చొక్కర దుర్గాప్రసాద్, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ త్రివర్ణ పతకా ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారత జాతీయ త్రివర్ణ పతాక 102 వ ఆవిష్కరణ కార్యక్రమం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను యునైటెడ్ ఎన్జీఓ అసోసియేషన్ రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు,ముఖ్య అతిధులుగా డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,వేముల హజరత్తయ్య,మాజీ డిప్యూటీ మేయర్ జీ,రమణా రావు,ప్రభుత్వ సంగీత కళాశాల సిఈఓ శ్రీనివాసరావు,వాకర్ క్లబ్ డీజీ బొప్పన గాంధీ,రత్నం నళిని,

పిల్లుట్ల వంశీ, పగిడి పల్లి రాము,బి ఆర్ టి ఎస్ క్లబ్ అధ్యక్షులు గుర్రం ఏడు కొండలు,కార్యదర్శి కొండాయగుంట రాము,బొడిపాటి బాబు రావు తదితరులు పాల్గొన్నారు,తొలుత 125 అడుగుల త్రివర్ణ పతాకాన్ని బి ఆర్ టి ఎస్ రోడ్ మీదుగా దుర్గాపురం వీధులలో గౌతమ్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,దూర్గాపురం వాకర్ క్లబ్ లో గల పింగళి వెంకయ్య,మహాత్మా గాంధీజీ విగ్రహాలను పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ముఖ్య అతిధుల కు శాలువా లు తో డాక్టర్ బ్రహ్మ దేశం సోషల్ సర్వీస్ సభ్యులు సత్కరించారు.కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.

ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ నుంచి ఐకాన్, హైకెపాసిటీ ఇన్వెర్టర్ శ్రేణి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పవర్ బ్యాకప్, రెసిడెన్షియల్ సోలార్ స్పేస్‌లో నమ్మకమైన బ్రాండ్ ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ తమ పూర్తి సరికొత్త శ్రేణి ఫ్యూచరిస్టిక్ ఉత్పత్తులను రాబోయే వేసవి కోసం విడుదల చేసింది. స్మార్ట్, సేఫ్, ఇంధన సామర్థ్యం కలిగిన సస్టెయినబల్ ఉత్పత్తులతో వినియోగదారులను ఆనందపరచాలనే కంపెనీ నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ ఆవిష్కరణ జరిగింది. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ల్యుమినస్ పవర్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్-మాన్యుఫాక్చరింగ్ అండ్ గ్లోబల్ సప్లయ్ చైన్ రాజీవ్ గంజు మాట్లాడుతూ, ఈ సీజన్‌లో వినియోగదారులను ఆకట్టుకునేందుకు తాజా శ్రేణి పవర్ బ్యాకప్ ఉత్పత్తులు ఐకాన్ శ్రేణి, హై కెపాసిటీ ఇన్వర్టర్ శ్రేణిని వ్యూహాత్మకంగా గృహ, వాణిజ్య విభాగాల అవసరాలను తీర్చేందుకు అందిస్తున్నామని అన్నారు.

త్రోబాల్ ఫెడరేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శిగా ఈ సులోచన

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : త్రో బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ త్రో బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈ సులోచన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శనివారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. బీహార్ లో జరిగిన జాతీయ త్రోబాల్ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె చెప్పారు.

ఆల్ ఇండియా వర్సిటీ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌కు కృష్ణా వర్సిటీ జట్టు

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్శిటీలో ఏప్రిల్ 5 నుండి 9 వరకు నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్-యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ (పురుషులు) ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు కృష్ణా విశ్వవిద్యాలయం సాఫ్ట్‌బాల్ (పురుషులు) జట్టు ఎంపిక చేయబడింది. కృష్ణా విశ్వవిద్యాలయం జట్టు ఈ టోర్నీలో పాల్గొనేందుకు ఏప్రిల్ 2 న విజయవాడ నుండి బయలుదేరి చండీగఢ్ వెళ్లనుంది.ఈ సందర్భర్భంగా విజయవాడ విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో కృష్ణా సాఫ్ట్‌బాల్ (పురుషులు) జట్టుకు క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. కృష్ణా యూనివర్సిటీ జట్టు క్రీడాకారులకు వికాస్ ఎడ్యుకేషనల్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ సెక్రటరీ, కరస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి క్రీడా దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడాకారుల స్ఫూర్తితో ఆడి అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించాలన్నారు. అత్యుత్తమ క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే, ఉన్నత విద్యా కోర్సుల అడ్మిషన్లలో వారికి ప్రత్యేక రిజర్వేషన్లు లభిస్తాయని ఆయన తెలిపారు.వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజు, వైస్ ప్రిన్సిపాల్ బి ఉదయ్ కుమార్, లెక్చరర్లు జి రఘునాథ్, డి రత్నబాబు తదితరులు పాల్గొన్నారు.

జట్టు: సిహెచ్ గోపీకృష్ణా రెడ్డి, జె లోకేరం కార్తీక్, ఎం సాల్మన్, బి సాయి (ఆంధ్రా లయోలా కాలేజ్, విజయవాడ), వి సాగర్ బాబు, బి మధు, ఎండి రఫీ, వి రామకృష్ణ, పి విజయ్ కుమార్ (వికాస్ బిపిఇడి కళాశాల, నున్న), కె. అజయ్ కుమార్, కె శివ వెంకట సుబ్రహ్మణ్యం, ఆర్ రాజు (ఏజి %ఊ% ఎస్‌జి సిద్ధార్థ కళాశాల, వుయ్యూరు), కె లోకేష్, వై సంపత్ (ఎస్ ఆర్ ఆర్ %ఊ% సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, విజయవాడ), పి మున్నా (డాక్టర్ ఎల్‌హెచ్ ఆర్ జిడిసి, మైలవరం)

విద్యార్థులు అల్ రౌండ్ నైపుణ్యాన్ని పెంచుకోవాలి

-ఘనంగా బ్లూమింగ్ డేల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాలపై ఆసక్తిని పెంచుకొని, ఆల్ రౌండర్ గా ఎదగాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రా రెడ్డి అన్నారు. బ్లూమింగ్ డేల్ ఇంటర్నేషనల్ స్కూల్ 5వ వార్షిక ఫౌండర్స్ డే శనివారం సాయంత్రం స్కూల్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రా రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో ఎన్నో మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా విద్యా బోధనలో కూడా మార్పులు వచ్చాయని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బ్లూమింగ్ డేల్ స్కూల్ చక్కని విద్య అందిస్తుంది అన్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా విద్యా విధానం ఉండాలన్నారు. నలంద విద్యా సంస్థల చైర్మన్ విజయ బాబు అట్లూరి మాట్లాడుతూ చక్కని విలువలతో కూడిన విద్యను అందించేందుకు బ్లూ మింగ్ డేల్ స్కూల్ నీ ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులలో స్కిల్ పెంపొందించే విధమైన బోధన జరుగుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ బాకులారాట్ స్కూల్ గా గుర్తింపు పొందిన ఏకైక స్కూల్ అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు, స్కిల్స్,నిపున్యతను పెంపొందించే విధంగా తయారుచేస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

10న ఐటీఐలో పీఎం అప్రంటీస్ మేళా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నగరంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈనెల 10వ తేదీన ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటీస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కనకారావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో ప్రముఖ కంపెనీలకు చెందిన పారిశ్రామిక వేత్తలు హాజరై అర్హత కలిగిన విద్యార్థులను పరిశ్రమల్లో అప్రెంటీస్ కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలో అన్ని ట్రేడ్‌లకు చెందిన శిక్షణ తీసుకుని సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు ఈ మేళాకు ఒరిజినల్ సర్టిఫికోట్స్, జిరాక్స్ పేపర్లతో పాటు పాస్పోర్ట్ ఫోటోతో హాజరు కావాలని తెలిపారు. ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 0866 2475575, 8309442698 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక సర్వీసు

విశాలాంధ్ర-అవనిగడ్డ : అవనిగడ్డ నుండి అరుణాచలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక ఆర్.టి.సి సర్వీసు నడుస్తుంది. నియోజకవర్గ ప్రాంత ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం అరుణాచల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి డిపో నుండి అరుణాచలంకు ఏప్రిల్ 4 వ తేది మంగళవారం రాత్రి 7 గంటలకు ప్రత్యేకమైన యాత్ర బస్సు బయలుదేరుతుందని డిపో మేనేజర్ కె హనుమంతరావు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ బస్సుకు రిజర్వేషన్ సదుపాయం, ఆన్‌లైన్‌లోనూ, రిజర్వేషన్ కౌంటర్ వద్ద కూడా కలదు. టికెట్‌లు పరిమితంగా ఉన్నాయని ప్రయాణికులు త్వరగా తరబడి టికెట్ లను రిజర్వేషన్లు చేయించుకుని అరుణాచలం స్వామిని దర్శించుకుని గిరి ప్రదక్షణ చేసుకుని అరుణాచలేశ్వర స్వామి వారి ఆశీసులు పొందాలని హనుమంతురావు కోరారు. మరిన్ని వివరాలకు 9963658630 గానీ 7674859527 గానీ సంప్రదించాలన్నారు.

4న ఓపెన్ టెన్నికాయిట్ పోటీలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఈ నెల 4 వ తేది మంగళవారం మండలి ప్రభావతి దేవి స్మరక ఓపెన్ టెన్నికాయిట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గాంధీక్షేత్రం కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో దివిసీమ గాంధీ మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు సతీమణి, స్వర్గీయ మండలి ప్రభావతి దేవి స్మారక టెన్నికాయిట్ పోటీలు 4 వ తేది ఒక్కరోజు మాత్రమే గాంధీక్షేత్రంలో జరుగుతాయని ఈ పోటీలలో పాల్గొనే వారు 4 వ తేది ఉదయం 10 గంటలలోపు తమ తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. సాయంత్రం 4 గంటల నుండి పోటీలు జరుగుతాయుని ఆశక్తి గల క్రీడాకారులు నమోదు చేసుకోవాలని ప్రధమ బహుమతిగా 5000 రూపాయలు, ద్వితీయ బహుమతిగా 4000 , తృతీయ బహుమతిగా 3000, నాల్గోవ బహుమతిగా 2000 లతో పాటు మంచి క్రీడా ప్రతిభ కలిగిన వారికి మెమోంటోలను ఇవ్వనున్నట్లు కమిటీ తెలిపింది. పేర్లను నమోదు చేసుకోవడానికి మరిన్ని వివరాలకు 9912584477 గానీ 7207141415 గానీ సంప్రదించాలన్నారు.

అగ్నిబాధితులకు నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర - గుడివాడ : షార్ట్ సర్క్యూట్ వల్ల గుడివాడ రూరల్ మండలంలోని న్యూజెల్ల గ్రామంలో షేక్ మస్తాన్‌వల్లికి చెందిన ఇల్లు పూర్తిగా కలిపోవడంతో జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కె) అధ్వర్యంలో శనివారం అగ్ని బాధితులను పరామర్శించి నిత్యవసరవస్తువులు, అర్థికసహయంను అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ ఆశీస్సులతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో మేము పలు సేవా కార్యక్రమాలు చేయడం అనందంగా ఉందన్నారు. ఎన్నో కార్యాక్రమలను నిర్వహించే పలు సేవ సంస్థలు ఈ విషయంలో కూడ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

కల్వర్టును నిర్మించండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ బండి రామకృష్ణ , వంపుగడవల చౌదరి ఆధ్వర్యంలో ఒకటవ డివిజన్లో శనివారం పర్యటించారు డివిజన్లో పలుచోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయని డివిజన్ ప్రజలు ఇన్చార్జి బండి రామకృష్ణ దృష్టికి తేవడంతో వెంటనే స్పందించిన జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న కల్వర్టులు బాగు చేయాలని అధికారులు స్పందించకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో వారం రోజుల్లో కల్వర్టు రిపేర్ చేపిస్తామని ఇంచార్జ్ బండి రామకృష్ణ డివిజన్ ప్రజలకు హామీ ఇచ్చారు. డివిజన్లో శానిటేషన్ అసంపూర్తిగా ఉందని డ్రైనేజీ వ్యవస్థ లేక పలుచోట్ల మురుగునీరు నిల్వ ఉండి దోమల బెడద ఎక్కువగా ఉంటుందని వీధి దీపాలు కొన్నిచోట్ల పనిచేయడం లేదని డివిజన్ ప్రజలు తెలియజేశారని దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని బండి రామకృష్ణ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ డివిజన్ ఇంచార్జిలు కర్రీ మహేష్, ఈవనమణి బాబు, పినిశెట్టి వేణు, బడేటి రమణ,వడ్డీ చిరంజీవి, కొండ మేస్త్రి, సాయనశివ, తోట భాస్కర్,గంపల కృష్ణ, కరుణాకర్, ఊచ చంటి,ఛీరం సుదర్శన్, అర్జ రామకృష్ణ, గుణ్ణంవాసు,ఎడుం బాకులవాసు,తోట రాజేష్, సోమేష్,పినిశెట్టికుమారి , జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

అన్నసంతర్పణలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : పలు రామాలయాల వద్ద పెద్ద ఎత్తున అన్నసంతర్పణలు నిర్వహించారు. గత నెల 30వ తేది గురువారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాముల వారి కళ్యాణం తమ తమ శక్తి కొలది ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం 3 వ వార్డులోని కోదండ రామాలయ ఆవరణలో 6000 మంది భక్తులకు ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదాలు నిర్వహించారు. అవనిగడ్డ 2 వార్డులోని నూతన రామాలయంలో 2000 మంది భక్తులకు అన్నప్రసాదాలు నిర్వహించగా, మండల పరిధిలోని వేకనూరు సివారు గుడివాకవారిపాలెం రామాలయంలో 3000 మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు వేకువజామునే ఆ యా ఆలయాలలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థ అన్నప్రసాదాలను అందచేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలి వచ్చి స్వామి వార్లను దర్శించుకుని తీర్థ అన్నప్రసాదాలను స్వకరించారు.

సత్యదేవుని వ్రతాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో వైభవంగా సత్యదేవుని వ్రతాలను భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం చైత్రశుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ఆవరణలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను వైకానాశ గమ పండితులు దివి నరసింహమూర్తి ఆద్వర్యంలో జరిగిన వ్రతాలలో 30 మంది పైగా దంపతులు పాల్గోన్నారు. ఈసందర్భంగా స్వామి వారికి ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి వ్రత ప్రాముఖ్యతను వివరించారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు దంపతులు వ్రతాలలో పాల్గోన్న వారికి ఉచితండా పూజా సామగ్రి అందచేశారు. తీర్థప్రసాదాలను అందించగా ఆలయ కార్యనిర్వాహణాధికారి పి సీతారామయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.